నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

బుధవారం 4 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 4, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES




### అభివృద్ధిని చూస్తే గర్వంగా ఉన్నది

ధర్మపురి నియోజకవర్గం దయనీయపరిస్థితిలో ఉండేది. సమైక్యపాలనలో ఏ ఒక్క పనికాక, కనీస మౌలిక వసతులు సమకూరక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది. కానీ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో అభివృద్ధిలో నంబర్‌వన్‌గా నిలుపుకొన్నాం. ఈ రోజు ధర్మపురి ప్రగతిని చూస్తే గర్వంగా ఉన్నది. ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తూ గొప్పగా అభివృద్ధి చేసిన. ఇప్పటికీ వంద కోట్ల పైచిలుకు నిధులతో పనులు బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. ఈ ప్రాంత ప్రగతిని జీర్ణించుకోలేక కాంగ్రెస్, బీజేపీ నాయకులు అసత్యప్రచారం చేస్తున్నారు..? అభివృద్ధి ఎక్కడ జరిగిందని అంటున్నరు. వాళ్లు కళ్లుండీ చూడలేని కబోధులు. వారి మాటలు నమ్మితే మోసపోవడం ఖాయం.

**- ధర్మపురిలో మంత్రి కొప్పుల ఈశ్వర్**

### అభివృద్ధి కోసం పనిచేశా.. ఆదరించండి



పదేండ్లలో జరిగిన అభివృద్ధి అరవై ఏండ్లలో లేదు. 4,520 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంతో నా జన్మ ధన్యమైంది. లక్ష జనాభా ఉన్న పట్టణంలో ఇంత పెద్ద మొత్తంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడమన్నది చాలా గొప్ప విషయం. రాష్ట్ర రాజధాని తదుపరి ఇంత పెద్ద సంఖ్యలో నిర్మించింది జగిత్యాలలోనే. గత ఎన్నికల్లో నన్ను 60 వేల మెజార్టీతో ఆశీర్వదించారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తున్నా. ఐదేండ్ల కాలంలో కులమతాలు, పార్టీలకతీతంగా సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేశా. మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నా.

**- జగిత్యాలలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్**

# కొప్పుల, సంజయ్‌ను ఆశీర్వదించండి

## ఇద్దరినీ భారీ మెజార్టీతో గెలిపించాలి

- మరోసారి జగిత్యాల నుంచే జైత్రయాత్ర మొదలు కావాలి • ధర్మపురి ధర్మరాజు ఈశ్వరన్న
- సంజయ్ నిబద్ధతతో పనిచేసే మనిషి • గెలిపిస్తే నియోజకవర్గాల్లో అభివృద్ధి బాధ్యత నాదే
- రాష్ట్రంలోనే జగిత్యాలను అగ్రగామిగా నిలుపుతా • పెప్సీ, కోకాకోలాలో ఒక కంపెనీ తెస్తా
- అతిపెద్ద రైస్‌మిల్లు ఏర్పాటు చేయిస్తా • ధర్మపురికి మరో రూ. 25 కోట్లు మంజూరు చేస్తా
- కాంగ్రెస్ అంటే గతం.. నమ్మితే మోసపోతం • 60 ఏండ్లు అధికారంలో ఉన్నా చేసిందేమీలేదు • జీవన్‌రెడ్డిది ఒడిసిన ముచ్చట.. డాక్టర్ సంజయే భవిష్యత్తు
- బీజేపీ మతం పేరిట ఆగం చేస్తున్నది
- జగిత్యాల, ధర్మపురి బహిరంగ సభల్లో మంత్రి కేటీఆర్ .. 2లో





రాబోయే ఎన్నికల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్, డాక్టర్ సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ధర్మపురి ధర్మ రాజు కొప్పుల ఈశ్వర్ అని, ఆయన చేసిన పనులు చూసి ధర్మపురి ప్రజలు ధర్మంగా ఓటువేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసే మనిషి సంజయ్ అని, కాంగ్రెస్ నాయకుడు జీవన్‌రెడ్డి మంత్రిగా ఉండి చేయలేని అభివృద్ధిని చేసి చూపించారని కితాబు ఇచ్చారు. మంగళ వారం ఆయన జగిత్యాల, ధర్మపురిలో నిర్వహించిన సభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గడిచిన తొమ్మిదేళ్లలో ఇటు ఈశ్వర్, అటు సంజయ్ నియో జకవర్గ అభివృద్ధి కోసం పట్టు వీడకుండా పనిచేశారంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ అభివృద్ధి మున్ముందు మరింత పరుగులు పెట్టాలంటే, మరోసారి బీఆర్ఎస్‌కు పట్టంగట్టాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని, అన్నీ ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**- జగిత్యాల, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)**

జగిత్యాలలో నిర్వహించిన బహిరంగసభకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్



జగిత్యాలలో డబుల్ బెడ్రూం పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, కొప్పుల, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, విద్యాసాగర్‌రావు, సుంకె రవిశంకర్, కలెక్టర్ యాస్మిన్‌బాషా, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



# జయహో కేటీఆర్

## ప్రగతి సారథి రామన్నకు బ్రహ్మరథం ..మధ్యపేజీలో

- జగిత్యాల, ధర్మపురి బహిరంగ సభలు సూపర్ సక్సెస్ • రెండు నియోజకవర్గాల నుంచి కదిలిన పల్లెలు • వేలాదిగా తరలివచ్చిన జనం.. కిక్కిరిసిన మైదానాలు
- జోష్ నింపిన అమాత్యుడి ప్రసంగం • కొప్పుల ఈశ్వర్, సంజయ్ కుమార్‌పై ప్రశంసల వర్షం • భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి
- రెండు చోట్లా సభలు విజయవంతం • బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

# ప్రారంభోత్సవాలు.. పట్టాలు ..మధ్యపేజీలో

## జగిత్యాల, ధర్మపురిలో పండుగలా కార్యక్రమాలు

- ₹573 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి కేటీఆర్ • నూకపెల్లి వద్ద డబుల్ బెడ్రూం ఇండ్లకు గృహప్రవేశాలు
- పోలీస్ ప్రధాన కార్యాలయం, సమీకృత మార్కెట్‌కు ప్రారంభోత్సవం
- ధర్మపురిలో మాతా శిశు సంరక్షణ కేంద్రం..
- ₹240 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి పనుల పైలాన్ ఆవిష్కరణ
- వెల్గటూర్ అగ్రికల్చర్ డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన